## పరిచయం

# బోధకులకు ఒక సవాలు

## (తీతు 1:5)

నేను నీకాజ్ఞాపించిన ప్రకారము నీవు లోపముగా ఉన్నవాటిని దిద్ది. "ప్రతి పట్టణములోను పెద్దలను నియమించు నిమిత్తమే నేను క్రేతులో నిన్ను విడిచి వచ్చితిని" (తీతు 1:5) అని పౌలు తీతుకు వ్రాస్తున్నాడు. ఈ విషయాన్ని చెప్పి పెద్దల విషయంలో కొన్ని అర్హతలను పౌలు చెప్పుచున్నాడు (6–8 వచనాలు). 5వ వచనంలోని, అపొస్తలుని మాటలను బట్టి (1) ప్రతి సంఘంలోను పెద్దలు ఉండాలని దేవుడు ఆశిస్తున్నాడు అని అలాగే (2) సరియైన అర్హతగల పెద్దలను నియమించడంలో సువార్తికులు శ్రద్ధ చూపించాలని అర్థమవుతుంది.

దీన్నిబట్టి ఒక సంఘంపెద్ద పెద్దలను నియమించు బాధ్యత (అపొస్తలుల కార్యములు 6:1–6 చూడుము) సువార్తికులదని అర్థం కాదు. అది స్థానిక ప్రత్యేకించి, "ప్రతి పట్టణంలోను పెద్దలను" నియమించమని తీతు ఆదేశించబడ్డాడు. "నియమించడం" అనేది *kathistemi* అనే గ్రీకు సంయుక్త పదం నుండి వచ్చింది. *Histemi* అను క్రియా పదమునకు "నిలువబెట్టడం" అని అర్థము. "ప్రతి పట్టణంలోను పెద్దలను ప్రతిష్ఠించడం" అని KJVలో ఉంది. సంఘ విషయంలో ఆచార సంబంధ వ్యవహారం పౌలు మనసులో ఉందని అనిపించేలా ఉంది. W. E. Vine ఇలా వ్రాస్తున్నాడు, "ఇది కేవలం సాధారణ సంఘపర ప్రతిష్ఠ కాదుగాని, పరిశుద్ధాత్మ చేత పెంచబడి, ముద్రించబడిన వారై తమ జీవితంలోనూ, సేవలోనూ దీన్ని సాక్ష్యంగానున్న వారిని సంఘ గుర్తించి నియమించడం."[1] "పెద్దలను ఎన్నుకుని ఆయా సంఘాల *మీద వారిని* నియమించుము" (నొక్కిచెప్పింది నాది) అని తీతు 1:5ను AB చెప్తుతుంది.

### సాధారణ సూచనలు

ఈ పాఠం తరువాత భాగంలో, పెద్దలను నియమించుటలో సువార్తికుని పాత్ర గురించి మరింతగా చెప్పబడింది. మొదటిగా, ఏ పెద్దలు లేని లేదా *ఇంకానూ పెద్దల అవసరం ఉన్న సంఘంలో అన్నిటిని "క్రమపరిచేందుకు" సువార్తికుడు ఏం చేయగలడో చూద్దాము.*

1. *ఈ ప్రక్రియను హడావుడిగా చేయకండి.* ఇది సమయం తీసుకుంటుంది. 1 తిమోతి 5:22లో కొన్ని సందర్భంలో పెద్దలను ఎలా చూడాలో పౌలు చెప్పిన తరువాత (19–21 వచనాలు), "త్వరపడి ఏవని మీదనైనను హస్త నిక్షేపణము చేయకుము. పరుల పాపములో పాలివాడవైయుండకుము ..." (22 వచనం). అని చెప్పుచున్నాడు. "హస్త నిక్షేపణము" అనేది ప్రతిష్ఠ కార్యక్రమమునకు సంబంధితమైనది కావచ్చు. ఇంకా చెప్పాలంటే, "పెద్దలను నియమించునప్పుడు త్వరపడకుము లేదా అనర్హులను పెద్దలనుగా నియమించడం సంభవించును మరియు సంఘక్రమం దారి తప్పుతుంది" అని పౌలు చెప్పున్నట్లు ఉంది.

2. *పెద్దలు ఎదుగునట్లు వారికి తరగతులు నిర్వహించండి.* మంచి భర్తగా, మంచి తండ్రిగా ఉండడం గురించి (ఇవి పెద్దలకు కావల్సిన ప్రాముఖ్య లక్షణాలు), అలాగే ప్రజలను

నడిపించడం గురించి తరగతులు తీసుకోవడం మంచిది.

3. *ఒక సంఘంలో పెద్దలు లేకుండా ఉండి, సంఘ పురుషుల కూడికలు జరుగుతుంటే,* వీటిని ఆధారం చేసుకుని పెద్దల విషయమై వీరి మనస్సులను సిద్ధపరచండి అంటే స్వచిత్తంతో గాకుండా ప్రాధాన్యతలను నియమించడం, ఇది చాలా తెలివిగా జరగాలి.

4. *నిర్దిష్ట వ్యక్తులను ప్రోత్సాహపరిచి, వారిపట్ల వ్యక్తిగత శ్రద్ధను కనుపరచండి.* మీరు ఆస్పత్రులు, ఇళ్ళను దర్శిస్తున్నప్పుడు, ఇళ్ళ వద్ద బైబిలు తరగతులు నిర్వహిస్తున్నప్పుడు సామర్థ్యంగల నాయకులను మీతో తీసుకువెళ్ళండి.

5. *ఇందులో ప్రార్థన, మరింత ప్రార్థన ఎంతో అవసరం.* దీని విషయమై "ఎడతెగక ప్రార్థించండి" (1 థెస్సలొనీకయులకు 5:17), అలాగే సంఘం కూడా ప్రార్థించునట్లు ప్రోత్సహించండి. ఈ విషయం ఎంత ప్రాధాన్యమైనదంటే, దీని నిమిత్తం ప్రత్యేక సంఘ ప్రార్థనలు అవసరం.

ఒక ప్రాంతంలో ఏది అవసరం, సరైనదిగా ఉంటుందో అది మరో ప్రాంతంలో అనవసరమైనదిగా, సరికానిదిగా ఉండవచ్చు. సంఘ నాయకత్వాన్ని ప్రోత్సహించేందుకు సువార్తికులు ఏం చేయాలన్న విషయమై ప్రపంచ నలుమూలలలోని కొంతమందిని నేను అడిగాను నాకు తమ అభిప్రాయాల్ని పంచుకున్న జె. సి. చోయటే, అలెన్ డిలెన్, గోర్టాన్ హోగన్, జె. యల్. మే, టిమ్ వెస్ట్ బ్రూక్‌లకు నా కృతజ్ఞతలు. దీని చివర వారి అనుబంధపు పాఠాలు కనబడతాయి.

## "వాక్యమును ప్రకటించుము"

ఒక సంఘంలో నాయకత్వాన్ని ప్రోత్సాహించేందుకు సువార్తికుడు ఏం *బోధించాలన్న* విషయం ఇప్పుడు ఈ పాఠ్యాంశం. సువార్తికుని ప్రధాన బాధ్యత ఏమిటి? ఇది "వాక్యమును ప్రకటించడం" (2 తిమోతి 4:2) కాదా? దైవాధీకృత నాయకత్వం గురించి సంఘం ఎరిగియుండేలా ఈ ప్రసంగాలు ఉండాలి. విభిన్న సందర్భాలను గురించి, ఒక్కొక్కటి లేదా వరుస క్రమంలో అవి ఉండవచ్చు.

## ఎన్నుకునే విధానం

"కాబట్టి సహోదరులారా, ఆత్మతోను జ్ఞానముతోను నిండుకుని మంచి పేరు పొందిన యేడుగురు మనుష్యులను మీలో ఏర్పరచుకొనుడి. మేము వారిని ఈ పనికి నియమింతుము" (బల్లయొద్ద పరిచర్య) అని అపొస్తలులు సంఘముతో అన్నట్లు అపొస్తలుల కార్యములు 6:3లో చూస్తున్నాము. ఈ మాట "జనసమూహమంతటికి ఇష్టమైనందున వారు ఏడుగురును ఎన్నుకున్నారు" (వచనం 5). ఎన్నుకోవడంలో యెరూషలేము సంఘం వారు అనుసరించిన విధానం ఏమిటో చెప్పబడలేదు. ఈ విధానాన్ని దేవుడు సంఘ వివేచనకే వదిలిపెట్టాడు. కాబట్టి *ఆ* విధానాన్ని నేను మీకు ఇవ్వలేను. అయితే, నేను సేవచేసిన సంఘాల్లో అనుసరించిన విధానాన్ని నేను ఇవ్వగలను.

ఎన్నుకోవడానికి ముందే, ఈ విధానాన్ని నిర్వహించే బాధ్యత ఎవరిదో చూడండి. ఒక వేళ సంఘంలో ఇంతకు ముందే పెద్దలు ఉంటే, వారే దీనికి సమర్థులు. ఒక వేళ సంఘంలో పెద్దలు లేకపోతే, సంఘంలో కూడుకునే వారితో దీని విషయమై ఒక కమిటిని వేయవచ్చు.

సంఘంలో పెద్దలుగా ఉండుటకు అర్హులని ఎవరిని భావిస్తున్నారో వారి పేర్లను రెండు వారాల్లోగా అందించమని ప్రకటించండి. వారి పేర్లు సూచించుటకు ముందే వారితో ఒకసారి మాట్లాడి వ్రాయమని చెప్పండి, వారి సూచనలను తీసుకోమని ఒకరికి చెప్పండి (పెద్దలు లేదా కమిటి).

రెండు వారాలైన తరువాత. ఆ పని అప్పగించబడిన వారు పేర్లన్నటిని తీసుకుని ఒక్కోపేరు ఎన్నిసార్లు వచ్చిందో చూస్తారు, తరువాత, ఒక వ్యక్తిని ఎన్నుకునేందుకు సరిపడినంత మంది అతనికి మద్దతిచ్చారా అని వీరు చూస్తారు. (మరో మాటలో చెప్పాలంటే, ఈ వ్యక్తిని తమ మందను కాయడానికి సరిపడినన్ని గొఱ్ఱెలు తమ కాపరిగా ఉండేందుకు ఎన్నుకోవడం?) నా అనుభవ ప్రకారం, పేర్లన్నీ చూసిన తరువాత, ఎక్కువ మంది సూచించబడిన తక్కువ మంది సూచించిన పేర్ల మధ్య భేదం కనబడుతుంది తరువాత, వారు ఎక్కువ మందిచే సూచించబడిన వారితో ప్రత్యేకంగా మాట్లాడుతారు. ఏం మాట్లాడాలన్నది ముందే నిర్ణయించబడాలి అందులో భాగంగా, అతడికున్న సాధారణ అర్హతలు, అతడు పనిచేయుటకు సుముఖంగా ఉన్నాడా లేదా యన్న విషయం, పెద్దగా యుండుటకు అతని కుటుంబం ఎలా స్పందించింది అన్న విషయాలుండాలి, ఒకవేళ సంఘంలో అంతకు ముందే పెద్దలు ఉంటే, వారి స్థానంలో పనిచేయుటకు అతనికి ఇష్టం ఉన్నదీ లేనిదీ చూడాలి. సాధారణంగా, సమాచారం సేకరించుటకు, ఇంటర్వ్యూలకు మరో రెండు వారాలు తీసుకోవచ్చు.

ఆ రెండు వారాలైన తరువాత, ఒక ఆదివారం నాడు, సమర్థులైన పెద్దలను ప్రకటించి, వారి నియామకం పట్ల సంఘంలోని వారెవరికైనా అభ్యంతరం ఉంటే వాక్యానుసారంగా ఒకటి, రెండు వారాల్లో తెలియజేయాల్సిందిగా ప్రకటించండి. లెక్క ప్రకారం, ఇది వాక్యానుసారమైనవైయుండి, *వ్రాతపూర్వకంగా*, సంతకం చేయబడి అందించబడాలి.

ఈ అభ్యంతరాలను పరిశీలించడానికి కొంత సమయం కేటాయించబడాలి. ఈ సమయంలో కొంతమంది నిదర్శించి, అభ్యంతరం తెల్పిన వారినీ దర్శించి కారణమేంటో కనుక్కొని అది వాక్యానుసారమైనదా లేదాయని పరిశీలించవచ్చు. ఒక్కోసారి అభ్యంతరం చెప్పిన వ్యక్తిని పెద్దతో కలిపి మాట్లాడేందుకూ ప్రయత్నించాలి. ఈ వ్యవహారంలో ఎంతో ప్రార్థన అవసరం. ఈ అభ్యంతరములన్నిటిని పరిష్కరించిన తరువాత, తరువాతి ఆదివారం ఇలా ప్రకటించాలి, వీరు పెద్దలుగా నియమించబడ్డారు.

ఈ పద్ధతి ప్రారంభంలోనే ఒక నిర్దిష్ట ఆదివారమున పెద్దలు నియమించబడతారని ముందేచెప్పండి. ముందే చెప్పబడిన తేదీ, ఈ పనులన్నీ సక్రమంగా చేయబడానికి తగు సమయాన్ని ఇచ్చేదిగా ఉండాలి. ప్రతిదీ సాధారణంగా జరుగుతుందనుకునే, ఆ నిర్దిష్ట ఆదివారమున నియామకం జరిగేలా చూడాలి.

ఈ పద్ధతి జరుగుతుండగానే, నా సూచనలను పెద్దలకు తెలియజేశాను. ఇదే విధానం పెద్దలు, లేదా డీకన్ల నియామకంలోనూ అనుసరించబడింది. ఒక చోట పనిచేసిన పద్ధతి మరోచోటు పనిచేయకపోవచ్చు. ఇది చిన్న సంఘల్లో కంటే పెద్ద సంఘల్లో ఎక్కువ సమయం తీసుకుంటుంది. ఈ విధానం కేటాయించదగ్గ సమయం సంఘంలోని పెద్దల (పురుషుల కూడికలోని వారు) మీద ఆధారపడియుంటుంది.

## “పెద్దలను నియమించుము”

ఇది పెద్దల నియమక కూడికను సూచిస్తుంది. “ప్రతిపట్టములోను పెద్దలను నియమించుము” అని పౌలు తీతుకు సూచించాడు. ముందు చెప్పుకున్నట్లే, “నియమించడం” అనే గ్రీకు పదం “ఎన్నుకోవడం” (choose)ను సూచించడం లేదు. పెద్దల “నియమకం” (అక్కడ నింపడం)లో తీతు పాత్ర కొంత ఉందని అది సూచిస్తుంది.

క్రొత్త నిబంధనలోని కొన్ని వాక్యభాగములు సంఘ నాయకుల నియామకం గురించి చెప్పుచున్నాయి. అపొస్తలుల కార్యములు 6వ అధ్యాయములో అపొస్తలులు యెరూషలేము సంఘముతో ఇలా అన్నారు – “కాబట్టి సహోదరులారా, ఆత్మతోను, జ్ఞానముతోను నిండుకుని మంచి పేరు పొందిన యేడుగురు మనుష్యులను *మీలో ఏర్పరచుకొనుడి.* మేము వారిని ఈ పనికి నియమింతుము” (3 వచనం). “నియమింతుము” (*put in charge of*) అనే పదం తీతు 1:5లోని “నియమించు” (*appoint*) అను పదమునకు సమానార్థమైనది. అపొస్తలులు “వారిని ఎలా నియమించారు” అన్నది అపొస్తలులు కార్యములు 6:6లో కనబడుతుంది: సంఘం వారిని తీసుకువచ్చి అపొస్తలుల ఎదుట ఉంచగా, వారు ప్రార్థన చేసి వారి మీద చేతులుంచారు. అపొస్తలుల కార్యములు 14లో పౌలు మరియు అతని సహచరులు ముందు స్థాపించిన సంఘములను మరలా దర్శిస్తూ వస్తున్నారు:

> శిష్యుల మనస్సులను దృఢపరచి విశ్వాసమందు నిలుకడగా ఉండవలెననియు అనేక శ్రమలను అనుభవించి, మనము దేవుని రాజ్యములో ప్రవేశింపవలెననియు వారిని హెచ్చరించిరి మరియు ప్రతి సంఘములో వారికి *పెద్దలను ఏర్పరచి,* ఉపవాసముండి, ప్రార్థన చేసి, వారు నమ్మిన ప్రభువునకు వారిని అప్పగించిరి (22, 23 వచనాలు; నొక్కి చెప్పింది నాది).

ఇక్కడ వాడబడిన “నియమించడం” అను పదం ఇంతకుముందటి పదం కంటే భిన్నమైనది. దీనికి “చేతులను ఉంచడం” అనే అర్థం.[2] ఇది మనుష్యులను ఎన్నుకోవడాన్ని సూచిస్తుంది. ఒకవేళ ఇదే అయితే, దీన్ని వారితో “పెద్దలను నియమించడం” అని అనువదించడం బాగుండేది, అయితే ఈ పదజాలం ఏర్పరచబడడం కంటే నియమించబడడమునే సూచిస్తుంది. “త్వరపడి యెవని మీదనైనను హస్త నిక్షేపణము చేయకుము” (1 తిమోతి 5:22ఎ) అని పౌలు తిమోతికి వ్రాసినప్పుడు అతని మనస్సులో పెద్దలను నియమించడమే యుండి యుంటుంది. పౌలు బర్నబాలను మిషనరీలుగా అంతియొకయ సంఘం పంపిస్తున్నప్పుడు, “వారు ఉపవాసముండి ప్రార్థనచేసి వారి మీద చేతులుంచి వారిని పంపారు” (అపొస్తలుల కార్యములు 13:3).

పాతనిబంధనలో ఉపవాసముండడం (ఆహారం తీసుకోకపోవడం) అనేది *పశ్చాత్తాపపడముతో* జరిగేది. క్రొత్తనిబంధనలో ఇది *ప్రాధాన్యతను* ప్రకారం జరుగుతుంది: సమయానుకులంగా జరుగుతుంది. “భోజనంచేయు సమయమును” ఉపేక్షించాలి. చేతులుంచడం గురించి చూస్తే క్రొత్తనిబంధన కాలంలో చేతులు వేయడం అనేది పలు కారణాలను బట్టియుంటుంది. (1) అద్భుతవరాలను ఇవ్వడం కోసం, (2) స్వస్థత నిమిత్తం, మరియు (3) ఒకరికి బాధ్యతను అప్పగిస్తున్నందుకు సూచనగా: మొదటి దానిని కేవలం అపొస్తలులే చేసేవారు (అపొస్తలుల కార్యములు 8:18). అపొస్తలులు మరియు తాము

చేతులుంచిన వారు రెండవ దానిని చేశారు (చూడండి అపొస్తలుల కార్యములు 6:5, 6, 8; 8:5, 6). ఇక మూడవది ఈనాడు నియమించడం విషయంలో జరుగుతుంది. ఒక నిర్దిష్ట బాధ్యతను ఇతరులకు అప్పగించే విషయంలో కనబడుతుంది.[3]

మనకున్న ఉదాహరణలను బట్టి, పెద్దల నియామక కార్యక్రమం ఒక ప్రాముఖ్య పవిత్ర కార్యక్రమంగా సంఘమంతటి ఎదుట జరగాలి. ఈ కార్యక్రమం ఇలా ఉండాలి:

- త్వరితంగా జరిగేదికాదు ("ఉపవాసంతో జరగాలి").
- వీరు సంఘమంతటికి సుముఖంగా ఉండి, నూతన నాయకుల భుజాల మీద బాధ్యతను అప్పగించబడేదిగా యుండాలి ("హస్తనిక్షేపణం").
- ప్రార్థనతో కూడినదైయుండాలి.

పౌలు తీతుకు చేసిన హెచ్చరికను బట్టి, ఈ కార్యక్రమంలో సువార్తికుడు ప్రధానపాత్ర పోషించాలి. దీనిలోనే డీకనుల మరియు పెద్దల నియామకం కొరకైన మాదిరి నియమక కూడిక కార్యక్రమం ఈ పుస్తకంలో ఉన్నాయి. కూడా జరుపవచ్చు. దీనిని ఎలా నిర్వహించాలన్న విషయమై **ప్రతి సువార్తికుడు** తన స్వంత ఆలోచనలను అమలుచేయవచ్చు.

నియామక కార్యక్రమ విషయమై మరో విషయాన్ని గమనించాలి. పెద్దలను నియమించుమని పౌలు తీతుకు చెప్పాడు కాబట్టి సువార్తికులకు పెద్దల మీద అధికారం ఉందని గతంలో కొందరు చెప్పారు. కానీ అలా కాదు. అధ్యక్షుని ప్రమాణ స్వీకారం ప్రధాన న్యాయమూర్తి సమక్షంలో జరుగుతుంది అలా అని అధ్యక్షుని పై న్యాయమూర్తికి అధికారం ఉందని కాదు. పెద్దల నియామకం తరువాత సంఘస్థులందరి వలె స్థానిక సువార్తికునికి బాధ్యత యుంటుంది.

## ప్రోత్సాహపరుస్తూనే యుండడం

ఒకసారి పెద్దలు నియమించబడిన తరువాత, వారితో సత్సంబంధం కలిగియుండండి, వారిని ప్రోత్సాహపర్చండి, సంఘమువారిని బలపరిచేలా చూడండి.

---

సూచనలు

[1]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 33. [2]ఇక్కడ వాడబడిన గ్రీకుపదం *cheirotoneo* ([*cheir*] అనగా హస్తం మరియు [*teino*] అనగా నిక్షేపణ). (Vine, 34.) [3]ఈనాడు నియామక కార్యక్రమాల్లోని "చేతులుంచడం" యొక్క ఎన్నో విధానాలను నియామక కార్యక్రమం పై గల నా నోట్సు చెప్తుంది.